


మోకాళ్ళ పైదాకి చిరుగుల ధోవతి, పేరుకేనైన బనీనూ ఎంకట్రామయ్య ఎముకల గూడును చల్నుండి కాపాడ్లేక పోతున్నాది. డెబ్బయి దాటిన ఎంకట్రామయ్య ముసిలి ముఖానికి వికారంగా పెరిగి నెరిసిన గెడ్డం, లోపలికి పీక్కుపోయిన కళ్ళూ, ముడతలు పడ్డ చర్మమూ 'ఇది అనుభవాల గ్రంథాలయం' అనే కైటు టెరిచ్చేలా ఉన్నా, మొన్నొచ్చి పోయిన తుపాను దెబ్బ అతన్ని మరీ కుంగదీసి, వంగదీసి తొంభై దాటిన ముసిలాడిలా చేసింది.

తుపాను దెబ్బనుండి ఇప్పట్లో కోలుకోలేలా లేదు జనం. ఇంకా తుపాను బాపతు వాతావరణం పోలేదు.

దారెమ్మటా కూలిన చెట్లూ, తెగిన కరెంటు స్తంభాలూ, వాలిన జంతు కళేబరాలూ కొల్లలుగా ఉన్నాయి. భరించరాని దుర్వాసన ఆ ప్రాంతాలలో ఇంకా వీస్తూనే ఉంది.

ఎన్నో తుపాన్లకీ, వానలకీ అలవాటు పడ్డ ఎంకట్రామయ్య ఆ హోరుగాలికి ఒవులు మగాసు కుంటున్నాడు. ఆ ఈదరగాలికి ఒళ్ళు చేతుల్తో చుట్టేసుకొని నడిచి పోతున్నాడు. ఆ రోత కంపుకి ముక్కులు మూసుకొని డోక్కుంటున్నాడు.

నడుస్తా నడుస్తా ఒకసారి కుట్టుకున్న బనీను జేబు తడిమి చూసుకున్నాడు. నిలబడ్డాడో చోట. జేబులోంచి కాగితాలు తీశాడు. మూడూ ఐదు రూపాయల నోట్లు.

గెడ్డం నిమురుకుంటూ వేదాంతిలా నవ్వు కున్నాడు ఎంకట్రామయ్య.

"సహాయం. లబ్బో. సర్కారు సహాయం చేస్తాండాదిరా నాయనా! ఇమ్మిడేట్లా దెబ్బ తిన్నోళ్లకి డెబ్బయైదో, ఏత్తైదో ఇత్తారన్నారా? నాయకులాయె. సమ్మాళాయె! పేర్లు సెప్పండహో అంటే సెప్పేరి. తప్పదాయె మరి. సెపితే రాసుక్కపోయె. ఏందీఎ వారం? 'నా కొంపగోడూ, గొడ్డూగుడ్డా, పిల్లా పెళ్లాం యావత్తూ మొత్తం పోనాదయ్యా జాణా! గంగానమ్మని చ్చికం'అని ఒట్టెస్కుంటే, 'చహా! అది కాదోయ్ ఎంకట్రామయ్యా! సర్కారు డబ్బురిచ్చాక ఒక ఐదివ్వాలి'' అన్నాడు.

ఓరి వీడవ్వ. మొగుడు సచ్చి ముండేడత్తాంటే, అడొచ్చి రాళ్లేసిండంటనీ... ఏంకేలు బుగ్గయి నోనికి వగాణ్ని ఒక ఏభై సత్తాయంటే మళ్లీ ఇప్పించి సంధ్యా ఆదికో బాసమంట. ఏం సేత్తాండ సరే నంటి. నాపేరడిగి, రాసి, అచ్చొండా ఏదేవో గీసిండు ఏరి పేర్లో—ఎంత రాసిండో?

ఈ రవ్వ—ఇత్తాండ్రంటే సట్టుమెర్లి చెంద్రో జాలు తాళ్లాఫీసుకాడ తారటుల్లి ఇచ్చై రూపాయలు కలసు. ఇచ్చింది ఏభై ఆడో ఐదుపెట్టు, ఈసోరికి ఐదెట్టు, ఇచ్చిండినోడి కైటు. ఇరవై కట్టు, మిగిరి ది పదేను—లవ్వ.

ఒరేయ్, ఎంకట్రామయ్యా! సర్కారు సాయం ఏభై అవ్వా! ఏభై సాకల్రా? నీ సెరికి పదేను, సిగ్గుందరా నీ బతుక్కి? ఎదవ నాయాలా? ఎదవ నయ్యాళ్లైనా? చాయ్‌లూ చుట్టాలు తాగి బతకరా ముండాకొడుకా! తుపాన్లో అన్నీ పోతే నాతక్కం లి డి గిండి అన్నీ కావాల్రా నీకు? అయన్నీ మిద్దెల్లో మేడల్లో ఉన్నోళ్లకి—పో—నీకు సుట్టుంటే సాగ్గం కదరా ఎళ్లెళ్లు"

ఎంకట్రామయ్య నవ్వుకుంటూ ముందుకు కదిలాడు. తపోరి కెళ్ళాలంటే ఇంకా రెండు ఫర్లాంగులు నడవాలి.

"అయినా మనకి పూరేడిదీ? కొట్టుకు పోనాదిగా? ఏ పూరెల్లారి?" ఎంకట్రామయ్య ఆలోచన్లో పడ్డాడు.

"సర్కారు సాయలో ఎన్నోజులు వస్తుండారి? దీపావ — సర్కారునాను ఒప్పలేదే?"

ఎంకట్రామయ్య అడ్డిన పేగులు కొరకడం ఆరంభాయి. అంతసేపూ నడిస్తే ఆ రోడ్డుపైన ఒక సిస్సా, లారీ ఏదీగానీ పళ్ళేటు. రోడ్డు పక్కగా టీకొట్టు లాంటి ఉపపించింది. దాన్ని చూడగానే ఎంకట్రామయ్యలో చలీ ఆకలీ రెండూ ఎక్కువైపోయాయి. సరాసరా లంగులో దూర ఐద్దాడు.

"ఏం కావారి?" ఒక పదేళ్ళ కుర్రాడు, నల్లపిరి జుత్తూ, పీకి కళ్ళూ, చిరిగి నల్లగా మసిపెట్టిన చొక్కా, నిక్కరూ, చేతుల సందులు పాసి, నగ తృప్పి, బాధేస్తున్నా పని చేయక తప్పని భంగిమలో నిలబడి అడిగాడు.

"ఒరి సూరే! నీవట్రా? ఏంద్రదీ? నీయమ్మా, అక్కా, నాన్నా... ఏర్రా?" ఎంకట్రామయ్య ఆశ్చర్యంగా అడిగాడు వాణ్ని.

సూరిగాడికి కళ్ళమ్మట నీళ్ళొచ్చాయి. రెండు చేతులా తిప్పి తుడుచుకుంటూ, "అంతా కొట్టుకు పోయిందిగా? అవ్మా, నాన్నా. పిన్ని, జేజీ. అందరగా వరదపోనే."

"ఒరోరి! ఏడవమాకు. నా ఇంటికి ముసిలాణ్ణి మిగిలాను నా ఇంటికి కుర్రాడివి నీవు మిగిలావు."

"అయితే తాతా! మా వాళ్లూ. . ." సూరి మాటింకా పూర్తి కాలేదు.

"అందరూ పోయార్రా!" ఎంకట్రామయ్య మాటా పూర్తి కాలేదు,

"రేయ్. దొంగనా. . . యెవ్వారం తరవాత సెట్టుదువు, గిరాకీ సూడ్రా అం. . .కా." కేష్ టేబుల్ వద్ద నిలిచినా అరిచాడు.

"ఏం టిఫిన్ సెప్పు తాతా?" బెదిరిపోయి సూరన్నాడు.

"ఏముండ్రా పీక్కు తిన్న? మహా రొట్టె శవాలైనా ఉంటయ్. రాబందులగా, గెద్దలా, నక్కలా జెంపి చేస్తాయి. నీకేముంద్రా?"

"ఏయ్, ముసిరి నయ్యాలా. ఎళ్లెళ్లు. బయటి కెళ్లు. పోతెలంసుకున్నా? శ్మశాన మనుకున్నా? ఏందా పీసుం సాటలు?" కేషియర్ అరిచాడు.

దినకర్

"అట్టే ఉండిపో గాని, కాస్త పరేడుగా పహా ఇవ్వా పిచ్‌కారీ. రిండానికే వస్త. పిల్లోడు సహా వాడే. ఇద్దరవూ అన్నీ పోగొట్టుకున్నాళ్ళం. కలిస్తే పోటాడుకపహా? నీ కేం? శవాలరాదారిలో కూడా మహారాజులా ఊరేగింపు సేత్తుండావ్. నల్లా నిలువు కుంటుండావ్. ఎవరగాతు ఫాన్లో పోట్టుంచి." ఎంకట్రామయ్య పోదింకా పూర్తికాలేదు.

"వీ..యు. ముసిల్నా. . . కారి! ఒరేయ్ ఎర్రన్నా. బైటి గ్లెంగ్ ఆర్నీ." కేషియరు రండు కున్నాడు కోపంతో.

"ఎంటెకురే నాయనా. ఏదో పడేయ్. తిని పోతా."

"డబ్బు లుండాయగా? ధరమసత్తరం కాదిది."

"ఉండయ్ లేంయ్యా బాబూ. పెట్టు."

"ఏం కావాలి తాతా?"

"ఆఁ— పూరీ." తాత సమాలుగు తున్నాడు.

"మిర్చి బజ్జీతేనా?" సూరిగాడే అడిగాడు మళ్ళీ.

"లేతే."

సూరి ఒక ప్లేట్ తెచ్చి పెట్టాడు. మూడే ఉన్నాయ్. అవీ చల్లగా నానే ఒడున్నాయ్. ఆకలి కవేవీ కాబట్లా. మరో మూడు, మరో మూడు తిన్నాడు. ఎంకట్రామయ్యకి చాల్లేదు.

"ఇంకేమన్నాదా?" సూరి అడిగాడు.

"పూరివ్వ గలటావా?"

"సరే సట్టా" అన్నా డెంకట్రామయ్య.

నది రూపాయల బిళ్ళకి కాస్త పెద్ద సైజుని మూడేనున్న ఒక ప్లేటు తెచ్చాడు. ఎంకట్రామయ్య తినేసి ఒక చా తాగాడు. చిప్పగా లేచాడు.

"ఎక్కడికి పోతావ్ తాతా?" సూరి కళ్ళల్లో నీళ్ళు గొంతులో జీర.

ఎంకట్రామయ్య కళ్ళకి నీళ్ళ పొర అడ్డం పడింది. సూరి తల నిమురుతూ "ఒరే సూరీ. దేవుడు నీ కంటూ ఒక అద్దాం సూపిండు. నేను ముసిలాణ్ణి కదరా. ఏ దావూ లేని బొంగరాన్నా. ఎటు కెవరు కొడితే అటే ఎల్లారి. బయట పడతా. దేముడెటు కొడితే అటే కొట్టుకు పోతా. నువ్వు—నువు వగాతరం ఈడే. . . ఇలాగే ఆడు తిట్టినా... కొట్టినా. .. బాగ వంజేసి బతకరా. దార్లో పడితే పొట్టకి—ఈ పొట్టకి ఒక గింజా దొరకదు రోయ్ సూరీ. ఆసు యైను దరమరాజే అంఐనా దరమరాజేరా. ఆపరు ఇచ్చిండు. పోగొట్టక పోక. వస్తా."

కేష్ టేబుల్ వద్దకి వచ్చాడు ఎంకట్రామయ్య.

"ఏం ఒచ్చినట్రా సూరీ?" కేకేశాడు షావుకారు.

"మూడు ప్లేట్ మిర్చీ, ఒక ప్లేట పూరీ. ఒక చాయ్." ఇంకెవరికో సప్లై చేస్తూ ఆక్కణ్ణుంచే అరిచాడు సూరిగాడు.

షావుకారు టేబుల్ మీద గీకేసి, "మూడగా ఏభై అయిదు పైస లివ్వు" అన్నాడు. ఎంకట్రామయ్య అదిరిపోయాడు.

నిలువు గుడ్లేసి, "మిర్చి ఎంత?" అన్నాడు.

"ప్లేట్ డెబ్భై ఐదు పైసలు." కేషియర్ కర్కశంగా అన్నాడు.

"పూరిలో?" నామ్మలేనట్టు అరిచాడు ఎంకట్రామయ్య.

"తొంభై పైసలు. చాయ్ నలభై పైసలు, మొత్తం మూడూ ఏభై ఐదు." ఎంకట్రామయ్య ఏడక్కుండానే కేషియర్ గడగడా లెక్కగించి చెయ్ జాచి చిచ్చాడుటూ.

"దోసుకుంటున్నార్రా" అంటూ బాధగా ఒక బడు తీసిచ్చాడు.

ఎంకట్రామయ్య చిల్లర తీసుకుని బయటికి వచ్చాడు.

మళ్ళీ సన్నగా జల్లు ప్రారంభమయింది.

"దీనవ్వ. మళ్ళీ మొదలై పోనాది. ఏం పాపం . . . అవును, ఈ గెద్ద నయ్యాళ్ళు సందు దొరికితే శవాల్ని పీక్కుతింటూ మహా పెద్ద పాపం సేసేత్తున్నారు. అందుకే ఈ పోగాలం తుఫాన్. అయినా దీనవ్వ. దీనికీ ఆ దురుమార్గుల్ని సూత్తే బయువే! పేదోల్లని సంపేతున్నాదే తప్ప ఆ నాయాల్ల జోలికి పోలే కున్నాది. ఛా. దేముడికీ ధైర్యం లేదు"

ఎంకట్రామయ్య సణుక్కుంటూ బీడీ బడ్డీ వద్దకెళ్ళి ఒక పావలా ఇచ్చి చుట్ట లియ్య మన్నాడు. బడ్డీ కుర్రాడు ఒక చుట్ట చేతిలో పెట్టాడు.

"ఒహోయ్! పావలా ఇచ్చాయ్! ఒకటి కాదూ" అన్నాడు ఎంకట్రామయ్య.

"అంతే! పావలా కోటే" అన్నాడు బడ్డీ కాడు.

"ఆర్నీ! ఏం గుర్తుదీ! గంట కాదూ! ఇదమే." చుట్ట తగాదు అంటూ ఎంకట్రామయ్య అన్నాడు.

"అదేం! వోటే! లేదేవీ! ముసలాడి దగ్గర తెచ్చావా. రేపు ఎంత ముప్పై పైసలు."

ఎంకట్రామయ్య అదిరి పోయాడు. చుట్టూరా చూచాడు. కనుచూపు మేరలో మరో టీ కొట్టూ, బీడీ బంకూ కనపళ్ళేదు. తాగకా తప్పదు, తీసుకోకా తప్పదు. ఒక చుట్టతో సరిపోదు. ఒక రూపాయిచ్చి మరో నాలుగు తీసుకున్నాడు.

"ఒక నిప్పెట్టె ..."

"ఇంక మూరకే ఉంది — నలభై పైసలు."

"ఇవ్వు! ఇవ్వరోయ్! దోసుకుంటున్నారా! ఇళ్ళు పోయి, పిల్లాజెల్లా పోయి, పోయింపట్టూ, నగానట్రా, ఆస్తి పాస్తి కొట్టుకు పోయి నేం పత్తాతు లేకే, ఉన్నోన్నీ, లేనోన్నీ ఒకేలా దోసేస్తున్నార్రా మీరంతా కలిసి."

కుర్రాడు నిప్పెట్టెనూ అదోలా చూచాడు ముసలాడి వైపు. నిప్పెట్టె నెమ్మగా ఉంది. సన్న జల్లు. పైగా హోరుగాలి. ఐదా రగ్గిపుల్లలు గీచినా మండ లేదు. మండినవి ఆరిపోయాయి. పైగా ఒక డజన్ పుల్లలు వృథా అయ్యాక గాని ఎంకట్రామయ్య చుట్ట అంటుకోలేదు. గట్టిగా పీల్చి సమొమ్మదిలాడు ముసిలాడు. తుపుక్కున ఉమ్మేసి కుర్రాడి వేపు చూచాడు.

"ఒరేయ్! ఇంత కుర్రతనంలోనే పాపంసేయ టం అన్నాయంగా మొదలెట్టావేరా? పోలదిరా ఈ దేశం! నాటి నాటికీ తఫాన్లోనే కొట్టుకు పోటాం బుంది!ఒరేయ్! గెద్దలూ, రాబందులా, నక్కలూ కుక్కలూ చచ్చిన పీనుగల్ని పీక్కు తింటాయ్‌రా! మీరు ... మీరో. ..? బతికినోళ్ళనే పీక్కు తినే రాక్షసులా! రాబందులూ అంటా సాలా వేళ్లా!"

"పాపం! తుఫాన్లో అన్నీ పోయాయిలా గుంది. పిచ్చెక్కింది." టీకొట్టు డంటూ నవ్వుత న్నాడు.

సూరి కళ్ళల్లో నీళ్ళూ, గుండెలో వరదలూ పొంగాయి.

"ఒరేయ్! సర్కారంటే ... ది . తప్పురా! కలో గంజో కలిసి పంచుకుందాం అంటూనే పందో అనుకుంనే ఎర్రి నమ్మకం నాది. కానీ ... కానీ ... రెడ్డి, కరణం, తాల్కాపీసు నాయాళ్ళా, టీ కొట్లా, బీడీబంకూ, కిరసనాయిల్ కంపూ ... అన్నీ నూ కిచ్చే చందాన, దరమాన్ని కలిసి పంపు కోటం అని ఇప్పుడే అర్థమై పోనాదిరా! ఇహా ఈ దేశం బాగు పడదురా! బాగ పడదురా ..."

ఎంకట్రామయ్య అటుసూస్తునె ఉన్నాడు.

తుఫాన్ గాలి మళ్ళీ మొదలైంది.

టీ కొట్టు యజమానికి సంబరమైంది. ★

